మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# రైతులకు తీరని యూరియా కష్టాలు

## ఉదయం నుంచే పడిగాపులు

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:**
రైతన్నను రోజు రోజుకు యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. పొద్దస్తమానం పడిగాపులు పడిన కావలసినన్ని యూరియా బస్తాలు దొరకడం లేదు. తిండి తిప్పలు మానేసి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. బుధవారం మండలంలోని మదూర్ సహకార సంఘం, గవ్వలపల్లి రైతు వేదిక భవనాల వద్ద వివిధ గ్రామాల రైతులు తెల్లవారు జాము నుంచే పడిగాపులు పడుతున్నారు. సహకార సంఘాల వద్దకు యూరియా వచ్చిందని తెలియగానే పెద్ద ఎత్తున మహిళా రైతులు, రైతులు అక్కడికి తరలివెళ్లి చెప్పులను క్యూ లైన్లో పెడుతున్నారు. అలాగే రైతులు కూడ క్యూ లైన్‌లో నిల్చోంటున్నారు. పోలీసులు కల్పించుకొని వారిని సముదాయించి వరుసలో నిల్చొబెడుతున్నారు. ప్రభుత్వం స్పందించి యూరియా కోరతను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

# హత్నూర మండలంలో జిపిఓల బాధ్యతల స్వీకరణ

**హత్నూర సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**
మండలం పరిధిలోని 15 రెవెన్యూ క్లస్టర్లకు సంబంధించిన గ్రామ పాలన అధికారులు (జిపిఓ) బుధవారంలో జాయినింగ్ అయ్యారు. 15 క్లస్టర్లలో భాగంగా నాగారం గ్రామ పాలన అధికారిగా ప్రశాంత్ కుమార్, బొర్పట్ల ఎం పాండరీ, కొన్నాల సంపత్ కుమార్, సికింద్రాబాద్ మన్నే సత్య నారాయణ, ఎల్లమ్మ గుడెమ్ చాకలి శ్రీనివాస్, చింతల్చెరు ఆగం రాములు, కాసాల కే మహంకాళి, గోవిందరాజు పల్లి రమేష్, గుండ్ల మాసనుర్ సత్యనారాయణ, దౌల్తాబాద్ 1, సాయి కుమార్, తుర్కల ఖానాపూర్ వినోద్ కుమార్, దౌల్తాబాద్ 2, ఈశ్వరమ్మ, సిరిపుర పి రాజు హత్నూర 1, మహేందర్, హత్నూర 2, మహేష్ బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో జైనింగ్ రిపోర్ట్ చేసి తాసిల్దార్ తో సమావేశం అయ్యారు. త్వరలోనే వీరు గ్రామాలలో బాధ్యతలు చేపట్టనున్నారు. దీనితో ఇప్పటివరకు రెవెన్యూ సమస్యలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కొన్ని త్వరితగతిన పరిష్కారానికి ఆస్కారం ఏర్పడుతుందని స్థానికులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు.


టిఎల్ఎం మేళాను ప్రారంభిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

## టిఎల్ఎం మేళా ప్రారంభం

**మెదక్ టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** పట్టణంలోని వెస్లీ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లాస్థాయి టిఎల్ఎం మేళాను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యా బోధనను మెరుగు పరచడానికి అభ్యాసన సామర్థం ఎంతో అవసరమన్నారు. ప్రాథమిక స్థాయిలో చదివే పిల్లలకు అవగాహన సామర్థం తక్కువగా ఉంటుందని, ఏదైనా చెబితే వినాలనే కోరిక తక్కువగా ఉంటుందన్నారు. ఆట, పాటల ద్వారా విషయాన్ని బోధిస్తే పిల్లలు పూర్తిగా నిమగ్నమై నేర్చుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అందుకోసం బోధన అభ్యాసన సామాగ్రిని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల ద్వారా చేయించి, మండల స్థాయిలో ప్రదర్శించి ఉత్తమ ప్రదర్శనలను గుర్తించి, జిల్లా స్థాయిలో ప్రదర్శింపజేయడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి ప్రదర్శనలో 208 ప్రదర్శనలు వచ్చాయని, వాటిలో 10 ఉత్తమమైన ప్రదర్శనలను ఎంపిక చేసి, రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. ఉత్తమమైన ప్రదర్శనల వీడియోలు రూపొందించి మెదక్‌జిల్లా డీఈవో యూట్యూబ్ ఛానల్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. వాటి ద్వారా పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు గుణాత్మక బోధన చేసి, ఎఫ్ ఎల్ ఎన్ లో జిల్లా స్థానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి


ఎంపిడిఒతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

***కొండపాక, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*** భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షణంగా పరిశీలించి వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తహసీల్దార్ శ్యామ్‌ను అదేశించారు. బుధవారం కొండపాక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె భూ భారతి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అనుసరించి సమస్యలను పరిష్కరించాలని ఆమె సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో మంజూరైన ఇళ్లు అన్ని గ్రౌండింగ్ కావాలని అదేశించారు. ఇల్లు నిర్మాణానికి సుముఖంగా లేనివారిని గుర్తించి వారి పేర్లు తొలగించి అసక్తి కలిగిన అర్హులైన వారికి ఇళ్లు మంజూరీ చేయాలన్నారు. పే మెంటు ఫోటో క్యాప్చర్ చేసి అప్లోడ్ పెండింగ్ వివరాల గురించి అరా తీశారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లు వేగంగా పూర్తి అయ్యేలా రోజు పర్యవేక్షణ చేయ్యాలని ఎంపిడిఒ వెంకటేశ్వర్లను అదేశించారు.

## అగ్రిసెట్‌లో ప్రజ్ఞశ్రీకి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం నిర్వహించిన 2025-26 అగ్రిసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటకు చెందిన ప్రజ్ఞశ్రీ రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించింది.. ఆగస్టు 30వ తేదీన అగ్రిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు.. విశ్వవిద్యాలయం అగ్రిసెట్ ఫలితాలు విడుదల చేయడం తో పెద్ద శంకరంపేటకు చెందిన ప్రజ్ఞ శ్రీ రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు ఆమెను అభినందించారు.

## చాల్కిలో పత్తి పంటలో గంజాయి సాగు

### -1.70 లక్షల విలువ గల 17 గంజాయి మొక్కల ధ్వంసం

**న్యాల్‌కల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
పత్తి పంటలో అంతర్‌పంటగా గుట్టుచప్పుడు కాకుండా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను హద్నూర్ పోలీసులు మంగళవారం రాత్రికి గుర్తించారు. మండల పరిధిలోని చాల్కి గ్రామానికి చెందిన ఉప్పరి గుండప్ప (75) తన వ్యవసాయ భూమిలో గత కొంత కాలంగా పత్తి పంటలో గంజాయి మొక్కలను సాగుచేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మంగళ వారం రాత్రికి హద్నూర్ ఎస్ఐ సుజిత్ దోమ, సంగారెడ్డి క్లూస్ టీం పోలీసు సిబ్బంది, వ్యవసాయ, గ్రామ పంచాయితీ అధికారులతో కలిసి బ్యాటరీలు చేతబూని అక్రమంగా సాగవుతున్న గంజాయి మొక్కలను గుర్తించారు. పత్తి పంటలో సాగవుతున్న 1.70 లక్షల రూపాయల విలువ గల 17 గంజాయి మొక్కలను ధ్వంసం చేశామన్నారు. దాడుల్లో స్థానిక పోలీసు ఠాణా కానిస్టేబుళ్ల రవి, రాజశేఖర్, మోహన్, పంచాయితీ కార్యదర్శులు రవికుమార్, ధనరాజ్, ఏఈఓ సాయి, కిరణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


చాల్కిలో పత్తి పంటలో గంజాయి మొక్కల సాగును బ్యాటరీ వేసి పరిశీలిస్తున్న పోలీసులు

# ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం

### మెదక్ ఎంపి రఘునందన్‌రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**అమీన్‌పూర్/రామచంద్రాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** మౌలిక వసతుల సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రతీ ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యం తో పనిచేస్తున్నామని మెదక్ ఎంపీ మాధవనేని రఘు నందన్‌రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహి పాల్‌రెడ్డి అన్నారు. బుధవారం వారు ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డితో కలిసి అమీన్‌పూర్ మున్సి పల్ పరిధిలోని కృష్ణబృందావన్ కాలనీ, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లలో 2 ఎంఎల్ జీఎల్ఎస్ఆర్(గ్రౌండ్ లెవెల్ స్టోరేజ్ ట్యాంక్), 4 ఎంఎల్జీ ఎల్ఎస్ఆర్, 2 ఎంఎల్ ఈఎల్ఎస్ఆర్ (ఎలివేటెడ్ లెవెల్ సర్ఫేస్ రిజర్వాయర్)లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తోందన్నారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో పాటు పూర్తిగా నగరంలో భాగమైన పటాన్‌చెరు నియోజక వర్గంలో వేగంగా జనావాసాలు విస్తరిస్తుండడంతో అదే స్థాయిలో మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం పార్టీలకు అతీతంగా కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సుబ్బారాయుడు, డీజీఎం చంద్రశేఖర్, అమీన్‌పూర్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్లు జ్యోతిరెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, ఏఈ పూర్ణేశ్వరి, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాలగౌని రాములుగౌడ్, అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్లు ఉపేందర్‌రెడ్డి, కృష్ణ, బిజిలి రాజు, గోపాల్, కోఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, ఉమేష్, శ్రీశైలం యాదవ్, ఇంద్రారెడ్డి, శ్యామ్ రావు, దిశ కమిటీ సభ్యులు కాసాల సుధాకర్, బీజేపీ నాయకులు కొల్కూరి రాజశేఖర్ రెడ్డి, ఎడ్ల రమేష్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, నర్సింగ్‌గౌడ్, ఈర్ల రాజుముదిరాజ్, అనిల్, కొండా లక్ష్మణ్‌గుప్తా,



రిజర్వాయర్లు ప్రారంభించిన ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

# 'రియల్' ఒత్తిడితోనే ఆర్డీవో బదిలీ...!

### ఆకస్మిక బదిలీపై 'రెవెన్యూ'లో గుసగుసలు

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**
సంగారెడ్డి ఆర్డీవో ఆకస్మిక బదిలీ చర్చనీయాంశంగా మారింది. ఎలాంటి హడావిడి లేకుండా ఆకస్మికంగా బదిలీ ఉత్తర్వులు రావడంతో జిల్లాలో రవీందర్‌రెడ్డి బదిలీ చర్చనీయాంశంగా మారింది. ఆయన స్థానంలో జోగిపేట ఆర్డీవోకు ఇన్చార్జి బాధ్యతలను అప్పగించారు. బదిలీ అయిన ఆర్డీవో హైదరాబాద్ ఆఫీసులో రిపోర్ట్‌చేసి. సెలవుపై వెళ్లినట్టు సమాచారం.ఆర్డీఓ రవీందర్‌రెడ్డి బదిలీకి అసలు కారణాలను తెలియకపోవడంతో, పలువురు రకాలుగా చర్చించుకుంటున్నారు. మొదటిసారి సంగారెడ్డి ఆర్డీఓగా పని చేసిన రవీందర్‌రెడ్డి ఎన్నికల సమయంలో జహీరాబాద్ ఆర్డీఓగా బదిలీపై వెళ్లారు. అనంతరం 2024 అక్టోబర్ నెలలో రెండోసారి సంగారెడ్డి ఆర్డీవోగా పదవి బాధ్యతలు చేపట్టారు. సోమవారం సాయంత్రం ఆర్డీఓ రవీందర్‌రెడ్డిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసేవరకు ఎవరికీ దీనిపై అంచనాలు లేకుండే. బిఆర్ఎస్ హయాంలో ఆర్డీవోగా పనిచేసిన రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంగారెడ్డి ఆర్డీఓగా పనిచేశారు. బదిలీ ఉత్తర్వులు అందేవరకు జిల్లా మంత్రికి, ఇతర అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు సమాచారంలేనట్లు తెలిసింది. బదిలీవెనుక ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ యాజమాన్యం ఒత్తిడి కారణమని తెలుస్తోంది. రియల్ ఎస్టేట్ సంస్థకు సంగారెడ్డి జిల్లాతో పాటు, రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉంది.

రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసే భాగంలో వారికి అవసరమైన రెవెన్యూ దస్త్రాలు అధికారికంగా సంగారెడ్డి ఆర్డీఓ ఆఫీసు నుంచి అవ సరం ఉండటంతో వాటిని తీసుకున్నట్లు తెలిసింది. కార్యాలయంలో లేని దస్త్రాలను వెతికి పెట్టమని రియల్ ఎస్టేట్ యాజమాన్యము ఆర్‌డిపై ఆర్డీవోపై ఒత్తిడి తీసుకురావడంతో, కార్యాలయంలోలేని దస్త్రాలను ఎక్కడ నుంచి తీసుకువచ్చి ఇస్తామంటూ ఆయన వారిపై ఆగ్రహం వ్యక్తంచేయడంతో, ఆరోజు యాజమాన్య ప్రతినిధులు తమసత్తా ఏమిటో చూపిస్తామంటూ బెదిరించి వెళ్లిపోయినట్లు తెలిసింది. ఘటనను అవమానంగా భావించిన సదరు రియల్ ఎస్టేట్ యాజమాన్య సంస్థ తమ పలుకుబడిన ఉపయోగించి ఆర్డీవోను బదిలీచేయించి తన సత్తాను చాటుకుందనే టాక్ అధికార వర్గాల్లో చర్చ జరుగుతుంది. సంగారెడ్డి ఆర్డీవో రవీందర్‌రెడ్డి బదిలీ విషయం ముందుగా జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహకు, సంబంధిత అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు, పార్టీ నాయకులకు సమాచారం లేనట్లు తెలిసింది. కొందరు ఆకస్మిక బదిలీకి కారణాలను తెలుసుకునే పనిలో ఉన్నట్టు తెలుస్తోంది.

**తదుపరి ఆర్డీవో ఎవరు...?**
సంగారెడ్డి ఆర్డీవో రవీందర్‌రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో కొత్త ఆర్డీవోగా ఎవరు నియమకం అవుతారనే విషయంపై, ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది. రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉండటంతో పాటు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ఆర్‌డివోగా రావాలంటే ప్రతిభ,పలుకుబడి ఉన్నవారికే ఇక్కడ ఎక్కువ ప్రాథమిక లభిస్తుందని ప్రచారంఉంది.

ఈ రెవెన్యూ డివిజన్ పరిధిలోనే భారీ, చిన్న తరహా పారిశ్రామలు ఎక్కువగా ఉండటంతో పాటు హెచ్ఎండిఏ ప్రాంతం ఉండటంతో దీనికి ప్రాధాన్యత ఏర్పడింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

### సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్


ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్

**మర్కుక్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త):**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ సూచించారు. బుధవారం మండలపరిధిలోని గణేష్‌పల్లి, గంగాపూర్, శివారువెంకటాపూర్ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు దశలవారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణం బేస్‌మెంట్ లెవల్‌కు వస్తే రూ.లక్ష, రూఫ్ లెవల్‌లో మరో రూ.లక్ష, స్లాబ్ పూర్తి చేసుకుంటే రూ.2 లక్షలు, ఇల్లు పూర్తయితే రూ.లక్ష కలిపి మొత్తం రూ.5 లక్షలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బేస్మెట్ లెవల్‌లో ఆగిన పనులను వేగం పెంచాలని, ఆర్థికంగా ఇబ్బంది ఉన్నట్లయితే మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పిస్తామని తెలిపారు.

**కెజిబివిని సందర్శించిన అడిషనల్ కలెక్టర్**
మర్కుక్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ సందర్శించారు. ఈ సందర్భంగా కెజిబివిలో విద్యార్థుల మెనూ, భోజనశాల, స్టోర్ రూమ్, తరగతి గదులు, టాయిలెట్స్‌ను పరిశీలించారు. అనంతరం కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా వేటిలో ఉంటాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తప్పకుండా మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ**
మర్కుక్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రికార్డులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను, ఆధార్, ఫోన్ నెంబర్లను సేకరించాలని, ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని వైద్య సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సాగర్, తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, ఎంపిడిఓ అశోక్ కుమార్, హౌజింగ్ ఏఈ విశాఖ,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భానుప్రియ, కార్యదర్శులు వాణి, సత్య నారాయణ, శ్రీనివాస్, ఈజీఎస్ టీఏలు రాజు, కరుణాకర్‌రెడ్డి, కెజిబివి ఎస్ఓ భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది సిఏ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి విజయోత్సవ సభని అడ్డుకుంటాం

### ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** ఈ నెల 15వ తేదీన ముదిరాజులు భారీగా కామారెడ్డికి తరలివచ్చి విజయోత్సవాన్ని, రేవంత్‌రెడ్డిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు, ప్రతి ముదిరాజ్ బాధ్యతగా ఈ ఆందోళనకు తరలిరావాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజుల నాయకులు మండల కేంద్రంలో సమావేశం కావడం జరిగింది. జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్‌తో పాటు రాష్ట్ర యువత అధ్యక్షుడు పడిగె ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడికల వెంకటేశంతో కలిసి మాట్లాడుతూ తరాలు మారుతున్నా ముదిరాజుల బతుకులు మారడం లేదన్నారు. ముదిరాజులు కేవలం ఓటు బ్యాంకుగా వాడుకొని గద్దెనెక్కిన ప్రజా ప్రతినిధులు ముదిరాజుల అంశాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. ముదిరాజు బీసీ "డీ" నుంచి బిసి "ఏ"లోకి మార్చడానికి జీవో 15/2019 అమలుపరుస్తానన్న రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా ముదిరాజ్ అంశాన్ని పక్కన పెట్టి ముదిరాజుల వాటా తేల్చకుండా బీసీ గళంతో మరోమారు మోసంచేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండడంతో బీసీ విజయోత్సవ సభ కామారెడ్డిలో ఏర్పాటు చేసుకొని ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ముదిరాజుల వాటా కోటా తేల్చకుంటే కామారెడ్డిలో ఏర్పాటు చేసిన రేవంత్‌రెడ్డి విజయోత్సవ సభను అడ్డుకుంటామన్నారు. రాష్ట్రంలోని ముదిరాజులు కూడా ఆలోచన చేయాలని ఈ సమయం దాటితే మనకు హక్కులు సాధ్యపడవని ఈసభను అడ్డుకుంటే మన హక్కులు సాధించుకోవచ్చు అని, రాష్ట్రంలోని నలుమూలల నుండి ఈ నెల 15వ తేదీన ముదిరాజులు భారీగా తరలివచ్చి విజయోత్సవాన్ని, రేవంత్‌రెడ్డిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ అంశం తక్షణమే రేవంత్‌రెడ్డి తీర్చాలని లేకుంటే కామారెడ్డి సభను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. కామారెడ్డి జిల్లా ముదిరాజులు సభను అడ్డుకోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి జిల్లెల్ల సుధాకర్‌ముదిరాజ్, సుతారి రాజుముదిరాజ్, నియోజకవర్గం ముదిరాజ్ హక్కుల సాధన సమితి నాయకులు తుమ్మల బాల్‌రాజ్, బైరయ్య, రమేష్ భూపతి రమేష్, భూంపల్లి మాజీ ఎంపిటిసి ఉల్లెంగల నరేష్, కూడవెల్లి ముదిరాజ్ సంఘం నాయకులు, ఇతర ముదిరాజు సంఘం సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజు సంఘం సభ్యులు


క్రికెట్ మైదానం కు శంకుస్థాపన చేస్తున్న ఎస్పీ శ్రీనివాస్‌రావు

## క్రికెట్ మైదానానికి శంకుస్థాపన చేసిన ఎస్పీ

**మెదక్ టౌన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాగణంలో క్రికెట్ మైదానం ఏర్పాటు పనుల బుధవారం శంకుస్థాపన చేసిన ఎస్పీ శ్రీనివాసరావు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలు కీలకమని పేర్కొన్నారు. విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించుకోవడంలో, క్రమశిక్షణ, జట్టు భావన, ధైర్యం పెంపొందించుకోవడంలో క్రీడల ప్రాధాన్యం అపారమని ఆయన తెలిపారు. పోలీస్ శాఖలోని యువ సిబ్బంది ప్రతిభను వెలికితీయడానికి, క్రీడా పోటీలను నిర్వహించేందుకు ఈ క్రికెట్ మైదానం అనుకూలంగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా పోలీస్ కుటుంబ సభ్యులు కూడా ఈ మైదానాన్ని వినియోగించుకునే అవకాశం కల్పించబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, సి.ఐలు రాజశేఖరరెడ్డి,సందీప్ రెడ్డి, ఆర్ లు శైలెందర్, రామకృష్ణ, ఆర్ఎస్.ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### మానభంగం, హత్య కేసులో నేరస్తుడికి

## 20 ఏళ్ల జైలు, 1 లక్ష 50 వేల జరిమానా

### నేరస్తులకు శిక్షపడ్డప్పుడే బాధితులకు న్యాయం

### సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ

**కోహెడ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త**
మానంభంగం, హత్య కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలుశిక్షతో పాటు రూ. 1 లక్ష 50 వేల జరిమానాను సిద్దిపేట అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి జయప్రసాద్ విధించినట్లు పోలీస్ కమిషనర్ అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో కోహెడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నకిరెకొమ్ముల మధిర గ్రామం (ఆమ్లేట్ విలేజ్) పరివేదకు చెందిన గట్టు గీత(21) అదృశ్యమై అదే గ్రామానికి చెందిన వెల్దండి సాయిలు అనే రైతు పత్తి చేనులో ఉరేసుకుని చనిపోయి ఉందని తెలుసుకుని అక్కడికి వెళ్లి చూడగా తన కూతురు ఉరి వేసుకుని అనుమానాస్పదంగా చనిపోయి ఉందని 2012వ సంవత్సరంలో తండ్రి గట్టు కృష్ణస్వామి(55) ఫిర్యాదు చేయగా అప్పటి హుస్నాబాద్ సిఐ తిరుమలేష్ కేసు నమోదు చేసుకుని అన్ని కోనాలలో పరిశోధించి చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన పింగళి నరేందర్‌రెడ్డి(45)ను పట్టుకుని విచారించగా నేరం ఒప్పుకోగా నిందితుడిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారని, హుస్నాబాద్ తదుపరి సిఐ సధన్‌కుమార్ పరిశోధనలో టెక్నికల్ రిపోర్టు ఆదారంగా పరిశోదన కొనసాగించి నేరస్తునిపై కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారన్నారు. అప్పటి నుండి సిద్దిపేట డిస్టిక్ కోర్టులో కేసు విచారణ జరిగి నేరం రుజువైనందున బుధవారం నేరస్తునికి 20 ఏళ్ల కఠిన జైలు శిక్షతోపాటు జరిమానా విధించడం జరిగిందన్నారు. కేసులో నేరస్తులను శిక్షపడేందుకు కృషి చేసిన హుస్నాబాద్ ఏసిపి సొదారపు సదానందం, సిఐ కోంద్ర శ్రీనివాస్, ఎస్ఐ పుల్ల అభిలాష్‌తో పాటు కోర్టు మానిటరింగ్ ఎస్ఐ గంగరాజు, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, లోకేష్‌ను కమిషనర్ అనురాధ ప్రత్యేకంగా అభినందించారు. నేరస్తులకు శిక్ష పడ్డప్పుడే బాదితులక నిజమైన న్యాయం జరుగినట్లు అని సిపి అన్నారు.


అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యం లారీని పట్టుకున్న పోలీసులు

## 311 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**జహీరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** 311 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో అక్రమంగా తరలుతున్న లారీని (జిజె 37టి 9543)ని బుధవారం పోలీసులు పట్టుకున్నారు. మండల పరిధిలోని మాడ్గి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో అటుగా వచ్చిన లారీని తనిఖీ చేయగా పేద ప్రజలకు పంచిన రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి లారీని అదుపులోకి తీసుకున్నారు. శంకరర్‌పల్లి పరిసర గ్రామాల్లో ప్రజల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి లారీలో గుజరాత్ రాష్ట్రానికి తరలిస్తున్న చేవ్వ భాస్కర్, రమేష్ ఖాజారియాలను అదుపులోకి తీసుకున్నట్లు చిరాగ్‌పల్లి ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న 311.20 క్వింటాళ్ల రేషన్ బియ్యం విలువ 9లక్షల 95వేల 840 రూపాయలు ఉంటుందని ఎస్ఐ వివరించారు.

## పిడుగుపాటుకు పాడి గేదె మృతి

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**
పిడుగుపాటుకు పాడి గేదె మృత్యువాత పడిన సంఘటన కారముంగి తండాలో బుధవారం చోటు చేసుకుంది. తండాకు చెందిన శివరాం వ్యవసాయ భూమి వద్ద గేదెను మేపుతుండగా అకస్మాత్తుగా పిడుగు పడటంతో పాడి గేదె అక్కడికక్కడే మృత్యువాత పడింది. మృతి చెందిన పాడి గేదె విలువ రూ. 50 వేల వరకు ఉంటుందని, శివారంను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని తండా వాసులు వినతి చేశారు.


మృతి చెందిన పాడి గేదె

## పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల తుదిజాబితా విడుదల

-ఎంపిడివో మధులత




తుది జాబితాలను విడుదల చేస్తున్న ఎంపిడివో మధులత

**నర్సాపూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల, పోలింగ్ కేంద్రాల తుదిజాబితాను విడుదలచేసినట్లు ఎంపిడివో మధులత తెలిపారు. బుధవారం నర్సాపూర్ మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో మధులత సమక్షంలో స్థానిక ఎన్నికల ఓటర్ల తుదిజాబితా, పోలింగ్‌కేంద్రాల తుదిజాబితాను ఆమె చేతుల మీదుగా విడుదల చేశారు. ఈసందర్భంగా ఎంపిడివో మధులత మాట్లాడుతూ నర్సాపూర్ మండల పరిధిలో స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల కోసం 35 గ్రామపంచాయతీలకు గాను ఓటర్ల తుదిజాబితాను, పోలింగ్‌కేంద్రాల తుదిజాబితాను విడుదల చేశామని తెలిపారు. మండల వ్యాప్తంగా 10 ఎంపిటిసి ప్రాదేశిక నియోజకవర్గాలు అహ్మద్‌నగర్, చిప్పల్‌తుర్తి, కాజీపేట, నాగులపల్లి, బ్రాహ్మణపల్లి, చిన్న చింతకుంట, రుస్తుంపేట, లింగాపూర్, ఆవంచ, కాగజ్‌మద్దూర్ ఎంపిటిసి ప్రాదేశిక నియోజకవర్గాల పరిధిలో 58 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుందని ఎంపిడివో తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడివో మధులతతోపాటు ఎంపి ఓ.వైద్య శ్రీనివాస్, సూపరింటెండెంట్ మనోహర్, మండలపరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతికి రమేష్‌గౌడ్‌కు ఆహ్వానం



రమేష్‌గౌడ్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ నాయకులు

**నర్సాపూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ఈ నెల 17న నర్సాపూర్ పట్టణంలో నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ మనుమయసంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవానికి రావాలని కోరుతూ బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్‌కు ఆలయ పూజారి రామచంద్రచారి, నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ మనుమయసంఘం అధ్యక్షులు నరేందర్‌చారితోపాటు విశ్వబ్రాహ్మణ నాయకులు కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈసమయంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సదానందచారి, నరసింహచారి, దశరథచారి ఉన్నారు.

## ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి అనర్థం

-మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి




అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి

**నర్సాపూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ప్రజలు ప్లాస్టిక్ వినియోగించడంతో పర్యావరణానికి అనేక అనర్థాలు కలుగుతాయని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీపరిధిలోని గీత విద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్లాస్టిక్‌నిర్మూలన ర్యాలీని నిర్వహించారు. ఈర్యాలీలో విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని పట్టణంలోని పలు వీధులగుండా అవగాహన కల్పిస్తూ ముందుకుసాగారు. అంతేగాక ఈ ర్యాలీలో ప్లాస్టిక్‌ను ఎవ్వరూ వాడవద్దు. పర్యావరణానికి ముప్పు తేవద్దు. అంటూ పెద్ద ఎత్తున నినాదాలుచేశారు. అనంతరం నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగి అనర్థాలపై నాటకాలు, స్కిట్లు, ప్లకార్డుల రూపంలో కళాప్రదర్శనలు ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డితో పాటు మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు అధికారి ఉదయ్‌కుమార్, గీతా స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి



ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు

**జహీరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండలంలోని శాఖాపూర్‌లో జరుగుతున్న హజ్రత్ ఖాజా సాహెబుద్దీన్ ఉరుసు ఉత్సవాలలో మంగళవారం రాత్రి మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్‌రావు, జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మానిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు ఖిజర్ యాఫై, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, దర్గా ఉర్సు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు జహీరాబాద్ మండలం శేఖాపూర్ గ్రామంలోని హజ్రత్ షేక్ షాబుద్దీన్ షయిద్ దర్గా ఉర్స్ ఉత్సవాలలో పాల్గొని దర్గాను దర్శించుకొని చాదర్ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన కవ్వాలి కార్యక్రమంలో పాల్గొని హరీష్‌రావు మాట్లాడుతూ శేఖపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న జాతర కార్యక్రమం పట్ల ఉర్సుకమిటీ నిర్వహకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖిజర్ యాఫై చెస్మొద్దీన్‌లను అభినందించి ఇంత పెద్ద ఎత్తున ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సిములు, సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మోహియోద్దీన్, యాకూబ్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, రేషన్ డీలర్స్ అసోసియేషన్ డివిజన్ ప్రెసిడెంట్ గడ్డమీది విజేందర్‌రెడ్డి, మాజీ యంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, గ్రామాల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీలు

-పనుల వివరాలపై గ్రామసభ

**చిలిపిచెడ్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023-24 సంవత్సరంలో చేపట్టిన పనులపై చిలిపిచెడ్ మండలంలోని పలు గ్రామాలలో 4వవిడత సామాజిక తనిఖీలను తనిఖీ బృందంవారు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో బుధవారం గుజరితండా గ్రామంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న తనిఖీలపై గ్రామ పంచాయతీ నందు గ్రామసభ నిర్వహించి పలు అభ్యంతరాలను వివరించారు. మొత్తం 16 పనులకు గాను కూలీలకు వేతనాలుగా రూ.12,38,592, సామగ్రి ఖర్చు రూ.92,062 మొత్తం రూ.13,30,654 ఖర్చులకు సంబంధించిన పనుల వివరాలు ఈగ్రామసభలో గ్రామస్థులకు వివరించారు. కూలీల హక్కులు, జాబ్ కార్డు నిర్వహణ, మాస్టర్ నిర్వహణ, వేతనాల చెల్లింపు ప్రక్రియ తదితర విషయాలపై ఉపాధి కూలీలకు, గ్రామస్థులకు తెలియబరిచారు. ఈవిషయాలపై మండలస్థాయిలో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. ఈ సభకు జిల్లాస్థాయి అధికారులు హాజరై విధి నిర్వహణలో ఏమైనా అవకతవకలకు పాల్పడితే, వారికి జరిమానా కూడా విధించే అవకాశాలు ఉంటాయి. ఈ గ్రామసభలో ఉపాధి హామీ కూలీలు, మెట్లు, గ్రామస్థులు, ఈసి భగవంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, టిఎ సురేష్, ఎస్ఆర్పి నర్సయ్య, సామాజిక తనిఖీబృందం డిఆర్పి సుష్మా, విఆర్పి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో ఉపాధిపనులపై సామాజిక తనిఖీల దృశ్యం

## వాడుకలోకి కోహీర్ ప్రయాణప్రాంగణం

-జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ టి.స్వామి



కోహీర్ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్టీసి డిఎం టి.స్వామి

**జహీరాబాద్(కోహీర్), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
జహీరాబాద్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణంలోని ఆర్టీసి ప్రయాణ ప్రాంగణాన్ని వాడుకలోకి తెస్తున్నట్లు జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ టి.స్వామి పేర్కొన్నారు. బుధవారం నిరుపయోగంగా ముళ్లపొదల మధ్య చిక్కుకున్న ఆర్టీసి ప్రయాణ ప్రాంగణాన్ని పరిశీలించి జెసిబి సహాయంతో ప్రాంగణ పరిసరాలను శుభ్రంచేయించారు. ఈ సందర్భంగా డిఎం టి.స్వామి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రయాణ ప్రాంగణం నిరుపయోగంగా ఉందని, బస్టాండ్‌లోకి బస్సుల వెళ్లకపోవడంతో ప్రజలు రోడ్డుపైనే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి వణుకుతూ బస్సు రాకకై ఎదురుచూడాల్సి దుస్థితిని దూరంచేసేందుకు ప్రయాణ ప్రాంగణాన్ని వాడుకలోకి తెస్తున్నామని, బస్టాండ్‌లోకి ఇక నుంచి బస్సులు వస్తాయని, బస్సుల కోసం ఇన్నాళ్లు ప్రయాణికులు పడినపాట్లు ఇక పడాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, సేఫ్టీ వార్డెన్ శ్రీనివాస్, సిబ్బంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టుకు సొంత నిధులతో మరమ్మతు



కల్వర్టుకు మరమ్మతులు చేపడుతున్న మాజీ సర్పంచ్

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని రుద్రారం-చందంపేట గ్రామాలకు వెళ్లే రహదారిపై ఉన్న కల్వర్టు దెబ్బతిని ఇరు గ్రామాలకు రాకపోకలు నిల్చిపోయాయి. ద్విచక్రవాహనాలు తప్ప ఇతర వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఎర్పడింది. బస్సు కూడా నడవకపోవడంతో చిన్నశంకరంపేటలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లాలంటే విద్యార్థులు మూడు,నాలుగు కిలోమిటర్లు నడిచి వెళ్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో చందంపేట మాజీ సర్పంచ్ శ్రీలత, స్వామిరాజ్‌లు తన సొంత నిధులతో బుధవారం కల్వర్టుకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల ప్రజలు వారిని అభినందించారు.

## బిజెపితోనే అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలో స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బలపర్చిన సిపి రాధాక్రిష్ణన్ ఘనవిజయం సాధించి భారతదేశ ఉపరాష్ట్రపతిగా గెలుపొందడం పట్ల వారు హర్షం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో నాయకులు దశరథం, మంజుల, శివశంకర్, శ్రీనివాస్, రాంప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో ముగియనున్న గడువు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ఇంటర్ మొదటి సంవత్సరం కళాశాల్లో ప్రవేశాలు పొందని విద్యార్థులకు ఇంటర్మీడియేట్ విద్యామండలి మరో చివరి అవకాశాన్ని కల్పించిందని చిన్న శంకరంపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ తెలిపారు. గురు, శుక్రవారం రెండురోజుల పాటు ప్రభుత్వ, ప్రయివేటు కళాశాల్లో విద్యార్థులు అడ్మిషన్లు పొందాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ చివరి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హెల్మెట్ ధరించాలని విద్యార్థుల వినూత్న కార్యక్రమం

-హెల్మెట్ ధరించాలని ద్విచక్ర వాహనదారులకు అవగాహన




వాహనాదారులకు అవగాహన కల్పిస్తున్న గీతా హైస్కూల్ విద్యార్థులు

**నర్సాపూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
బయటకు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వెళ్లాలని బుధవారం నర్సాపూర్ గీతా హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు వినూత్న కార్యక్రమం చేపట్టి నర్సాపూర్ చౌరస్తాలో ద్విచక్ర వాహనదారులకు పువ్వులు కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం వల్ల ఎలాంటి ప్రమాదం జరిగినా ప్రాణాప్రాయం లేకుండా సురక్షితంగా బయటపడవచ్చు అని వాహనదారులకు సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనంనడపాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రైతురక్షణసమితి జిల్లా సలహాదారులు మిర్యాల చంద్రశేఖర్ విధ్యార్థులు చేస్తున్న ఈ అవగాహన కార్యక్రమం పై సంతోషం వ్యక్తంచేశారు. ఈ అవగాహన కార్యక్రమం గ్రామాల్లో సైతం చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, వరలక్షి ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చేర్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండలంలోని నాగపురి గ్రామానికి చెందిన శనిగరం బాలనరసయ్య ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందడంతో వారికుటుంబాన్ని బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి రూ.8వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, ప్రజ్ఞపురం నర్సింహులు, డబ్బ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## విదేశీ విశ్వవిద్యాలయాలలో విద్యావకాశాలు

-కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే
-బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో పాస్‌పోర్ట్ మేళా

**నర్సాపూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ఇంజనీరింగ్ విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాలలో విద్యావకాశాలు లభిస్తాయని ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే అన్నారు. బుధవారం నర్సాపూర్ బివిఆర్ఐటి కళాశాలలో గ్లోబల్ ఎడ్యుకేషన్ కెరీర్ ఫోరమ్ జిఈసిఎఫ్‌తో భాగస్వామ్యంగా, 2026, 2027 పట్టభద్రుల బ్యాచ్‌ల కోసం అంతర్జాతీయ విద్యాప్రదర్శన, పాస్‌పోర్ట్ మేళాను నిర్వహించింది. ఈమేరకు పలువురు విద్యార్థులు పాస్‌పోర్ట్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కార్యక్రమానికి ఇండస్ట్రీ రిలేషన్స్ జిఎస్ఎసి డైరెక్టర్ సతీష్‌చంద్ర పరుచూరి, విభాగ అధిపతులు, (హెచ్‌వోసిస్), డీన్స్, అలాగే ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ బంగారాజు, జిఎస్ఎసి ఎస్‌పిఓడి ప్రణిత, కళాశాల మేనేజర్ బాపిరాజు, ఎవో సురేష్, అధ్యాపకులు ఇంజనీరింగ్ చదువుతున్న అన్నివిభాగాల విద్యార్థినీవిద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పోను జయప్రదం చేయండి

**సదాశివపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ఈనెల 19, 20, 21న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఫోటో ఎక్స్‌పో సందర్భంగా సదాశివపేట, ఆయాగ్రామాల ఫోటోగ్రాఫర్లు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సదాశివపేట ఫోటో, వీడియోగ్రాఫర్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి జయచింతన్ పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బిట్ల రాజు పాల్గొని ఎక్స్పో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన టెక్నాలజీ ప్రకారం ఫోటోగ్రాఫర్లు ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, రాజు, నాగు, శ్రీనివాస్, సత్తిబాబు, నాగన్న, సంగన్న తదితరులు పాల్గొన్నారు.

# మంజూరు అయిన నిధులు వాపస్

-నాయకుల నిరక్ష్యం వల్లనే జరిగింది
-మాజీ సర్పంచ్ జాస్మిన్ గుడ్డుపటేల్

**మునిపల్లి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యంతోనే ఖమ్మంపల్లి -కంకోల్ ఫార్మేషన్ రోడ్డుకు మంజూరు అయిన నిధులు వాపస్ పోయినట్టు ఆగ్రామ మాజీసర్పంచ్ జాస్మిన్ గుడ్డుపటేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మునిపల్లి మండలం ఖమ్మంపల్లి గ్రామం నుండి జడ్పి సిఈఓను కలిసి ఫార్మేషన్ రోడ్డు మంజూరు చేయమని కొందరు వ్యక్తులు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఆ వినతిపత్రం ఇచ్చింది జడ్పి సిఈఓకు అయితే డిపిఆర్ఓకు వినతిపత్రం ఇచ్చామని చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. అధికారులు ఎవరో తెలియకుండానే వినతిపత్రం ఇవ్వడం శోచ నీయమన్నారు. ఒకవేళ ఫార్మేషన్ రోడ్డు గురించి జిల్లాలోని డిఆర్‌డిఎ ఆఫీసులో లేదా మండలం లోని ఎంజిఎన్ఆర్ఎస్ ఆఫీసులో లేదా ఎంపిడిఓ ఆఫీసులో కాని ఇవ్వకుండా డిపిఆర్ఓకు ఇవ్వడమేమిటన్నారు. వారు అడిగిన ఫార్మేషన్ రోడ్డు గతంలో వేయడం జరిగింది. మళ్లీ ఫార్మేషన్ రోడ్డు మంజూరు చేయమనడం ఎందుకో అర్థం కావడం లేదన్నారు. గతంలో అదే రోడ్డుకు 2021-22వ సంవత్సరంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సి1/348/22 ప్రొసీడింగ్‌తో 10 లక్షల రూపాయలు గ్రావెలింగ్, మెటలింగ్ రోడ్డు గురించి స్పెషల్ గ్రాంట్లో మంజూరు అయిందన్నారు. కాని గత బిఆర్ఎస్ నాయకులు మంజూరు చేసుకున్న గ్రాంట్‌ని వినియోగించుకోకుండా ల్యాప్స్ చేయడం జరిగింది. ఇప్పుడు మళ్లీ జిల్లా ఆఫీసులలో, మండల ఆఫీసులలో వినతి పత్రాలు ఇవ్వడమేమిటన్నారు. కెసిఆర్ కాలనీ నుండి ఫార్మేషన్ రోడ్డు కావాలని రాయడం జరిగింది. అది కెసిఆర్ కాలనీ కాదు న్యూకాలనీ అని అంటారన్నారు. పది సంవత్సరాలు అధికారంలో వుండి ఖమ్మంపల్లి చౌరస్తా నుంచి గ్రామం వరకు అధ్వాన్నంగా తయారైన రోడ్డుకు నిధులు మంజూరు చేయించుకోలేదన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఈ రోడ్డుతోపాటు ఖమ్మంపల్లి-కంకోల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయిస్తామన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**సదాశివపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో అపార ధైర్యసాహసాలతో నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. రైతుసంఘాల ప్రతినిధులు, మహిళాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజొద్దీన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్, మండల కార్యదర్శి పాండు, మునిపల్లి బికెఎంయు మండల కార్యదర్శి గంగమ్మ, నాయకులు బి.పాషా, దేవిబాయ్, పుల్లమ్మ, నరసమ్మ, సాధిక్ అలీ, బుజ్జమ్మ, గౌరమ్మ, సుజాత, సరస్వతి, మహేశ్వరీ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్‌లో...**

**కొండాపూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
చాకలి ఐలమ్మ వర్ధంతిని సిపిఐ మండలసభ్యుడు కె.రాజయ్య మండలంలోని మునిదేవునిపల్లి గ్రామంలో బుధవారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

## తుది ఓటర్ జాబితా విడుదల

**కేశంపేట సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
జడ్పిటిసి, ఎంపిటిసి, ఎన్నికల తుది జాబితా ఓటర్ లిస్టును బుధవారం ఎంపిడివో కార్యాలయంలో విడుదలచేసిన ఎంపిడివో రవిచంద్రకుమార్‌రెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ, మండలంలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిమిత్తం తుది ఓటర్ల జాబితా ప్రదర్శన చేయడం జరిగినదని ఫైనల్ పోలింగ్‌స్టేషన్ల లిస్టు మండలపరిషత్ కార్యాలయం తోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో విడుదల చేయడం జరిగిందన్నారు. మొత్తం 12 ఎంపీటీసీలకు, ఒక్క జడ్పిటిసి స్థానాలకు 62 తుది పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు, కేశంపేట మండలంలో మొత్తము 36,947 ఓటర్లు కలదు ఇందులో 18316 పురుషులు, 18,631 స్త్రీల ఓట్లు ఉన్నాయని ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి తెలిపారు.

## మహిళలు వీరవనితలుగా మారాలి

- మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెఎల్ఆర్

**మహేశ్వరం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా మారాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్‌లో ఆమె విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ...భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నేటితరం మహిళలు ఉండాలన్నారు. వెట్టిచాకిరి విముక్తికోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరవలేమని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, నాయకులు ఉపేందర్‌రెడ్డి, సైదులు, మార్కెట్‌కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక రుగ్మతలకు చికిత్స తీసుకోవాలి

-సమస్యకు పరిష్కారం ఆత్మహత్య కాదు

**మేడ్చల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా, మెడిసిటీ వైద్య కళాశాలలో విద్యార్థులకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.

కార్యక్రమ అనంతరం వైద్యకళాశాల సైకియాట్రీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అనురాగ్ శ్రీవాత్సవ మాట్లాడుతూ, భారతదేశంలో ఆత్మహత్యల రేటు ఆందోళనకరంగా పెరుగుతోందని తెలిపారు. 2017 లో లక్షమందికి 9.9 శాతం ఆత్మహత్యలు ఉండగా, 2022 నాటికి ఈ సంఖ్య 12.4శాతానికి పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. ముఖ్యంగా 15 నుండి 30 సంవత్సరాల మధ్య యువతలో ఆత్మహత్యలు 4శాతం మేర పెరగడం తీవ్రమైన విషయమన్నారు. ఈ పరిస్థితికి గల ప్రధాన కారణం తీవ్రమైన ఒత్తిడితో కూడిన విద్యా, ఉద్యోగ పోటీతత్వం, కుటుంబ, ఆర్థిక సమస్యల వల్ల కలిగే ఒత్తిడి, సోషల్ మీడియా వినియోగం వల్ల ఏర్పడే మానసిక సంఘర్షణలు, సంబంధాలు, టీనేజ్ వయసులో తలెత్తే కొత్త సంబంధాల వల్ల వచ్చే మానసిక ఒత్తిడి సమస్యలన్నీ మానసిక అనారోగ్యానికి దారితీస్తాయని తెలిపారు. దీనిని సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే ఆత్మహత్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఆత్మహత్య ఆలోచనలు ఉన్న విద్యార్థులు, యువకులు తమ స్నేహితులు, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులతో దీని గురించి చర్చించాలని సూచించారు. అలా చేయడం వల్ల ఆందోళన తగ్గుతుందని, సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

సహాయం అవసరమైనవారు మెడిసిటీ హాస్పిటల్ సైకియాట్రీ హెల్ప్‌లైన్ 9390465470, భారత ప్రభుత్వ టెలీ మానస్ హెల్ప్‌లైన్ 18008914416కు కాల్‌చేసి తమ సమస్యలను పంచుకోవచ్చని చెప్పారు. కార్యక్రమం చివరిలో, ఆత్మహత్య లకు గల కారణాలు, వాటి నివారణ మార్గాలు, మానసిక అనారోగ్యం పట్ల సమాజంలో రావాల్సిన మార్పులపై వైద్య విద్యార్థులు తయారు చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఉత్తమ పోస్టర్‌కు ప్రత్యేక బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాధికారిగా మాధవరెడ్డి

**మేడ్చల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మేడ్చల్ మండల వ్యవసాయ అధికారిగా మాధవరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన మండల వ్యవసాయ అధికారిని అర్చన బదిలీపై రాజేంద్రనగర్ ల్యాబ్‌కు వెళ్లగా అక్కడ ల్యాబ్‌లో పని చేసిన మాధవరెడ్డి మేడ్చల్ ఏఓగా బదిలీపై వచ్చారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## మురళికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**మంచాల సెప్టెంబర్ 10,ప్రభాతవార్త**
మంచాలగ్రామంలోని నీళ్ల మురళి ఉత్తమ ఉపాధ్యాయునిగా బుధవారం అవార్డు అందుకున్నారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మురళీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థితో స్నేహ పూర్వకంగా మెదులు తనని విద్యార్థుల భవిష్యత్తుకై ప్రతిక్షణం కృషి చేస్తానని తెలిపా రు. 25 సంవత్సరాల నుండి విద్యావృత్తిలోనే ఉండడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. పిల్లలను మేధావులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు

- మాజీ ఎమ్మెల్యే ఆనంద్

మర్పల్లి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:
కాంగ్రెస్ పాలనలో ప్రజలకు నిత్యం కష్టాలు తప్పడంలేదనీ యూరియా కొరతతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారనీ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. మర్పల్లి మండల కేంద్రంలో బుధవారము బిఆర్‌యస్‌పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయం జనతా గ్యారేజ్‌గా మారాలనీ ప్రజాసమస్యలు పరిష్కరిండంలో నాయకులు ముందుండాలనీ అన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలనీ స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలనీ ఆయన కార్యకర్తలకు సూచించారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగి పోయారనీ రాబోవు ఎన్నికలలో ప్రజలు బిఆర్‌యస్‌కు పట్టంకడతారనీ ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, పి.మదూకర్, మధూ, మోహన్‌రెడ్డి శ్రీనీవస్, రాచయ్య కొటమర్పల్లి, గఫార్, గౌస్, నాయబ్‌గౌడ్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## కుక్కలకు రేబీస్ వ్యాక్సినేషన్ శిబిరం

**మేడ్చల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
మేడ్చల్ పురపాలక సంఘం ఆద్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్ శివాజీ విగ్రహం వద్ద బ్లూ క్రాస్ సంస్థ సహకారంతో కుక్కలకు వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ ఈసందర్భంగా మాట్లాడుతూ పెంపుడు జంతువుల ఆరోగ్యం, పెంపుడు జంతువుల యజమానుల ఆరోగ్యానికి కీలకమని, ఈతరహా వాక్సినేషన్ కార్య క్రమాలు రెబీస్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో 286 కుక్కలకు వాక్సిన్ అందించినట్లు తెలిపారు. బ్లూ క్రాస్ సంస్థ వారు ఉచితంగా వాక్సిన్ అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లూ క్రాస్ సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**చేర్యాల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం మండల అధ్యక్షుడు శివగారి అంజయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని అంగడిబజార్ వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కొంగు నడుముకు చుట్టి, చేత కొడవలిపట్టి, దొరల గుండెల్లో గుబులు పుట్టించిన వీరవనితని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, బీఆర్ఎస్ నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, అనంతుల మల్లేశం, రాజీవ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ చంటి, ఆలేటి రమేష్, భూమిగారి రాజేందర్, అంజయ్య, చింతల పర్శ రాములు, తుమ్మలపల్లి పవన్, పాక బాలయ్య, పాక శ్రీకాంత్ ఉన్నారు.

**హుస్నాబాద్‌లో...**


చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** అణగారిన వర్గాల ప్రజలతో పాటు బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యాన్ని నింపిన వీరనారి చాకలి ఐలమ్మ అని హుస్నాబాద్ జెఏసి కోఆర్డినేటర్ మేకల వీరన్నయాదవ్ అన్నారు. బుధవారం ఆమె 40వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జాగృతి కళా సమితి అధ్యక్షుడు ముక్కర సంపత్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్‌గౌడ్, నాయకులు నర్సాగౌడ్, లక్ష్మణ్, వినోద్, కోడూరు శ్రీదేవి, సమ్మన్న, శంకర్, కపిల్, రమేష్, చందు, లింగమూర్తి ఉన్నారు.

**కొమురవెళ్లిలో...**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని కొమురవెల్లిలోని సిఐఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవిందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉల్లంపల్లి సాయిలు, ఆరుట్ల రవీందర్, తాడూరి నరేష్, చింతల ఇంద్రుడు ఉన్నారు.

**మర్కుక్‌లో...**


ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

**మర్కుక్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాపోల్ల రాజు, రజక సంఘం అధ్యక్షుడు కర్రోళ్ల కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బూరి మల్లేశంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, లింగ సత్యనారాయణ, అజయ్‌రెడ్డి, బాపురెడ్డి, సంజీవరెడ్డి, సుధాకర్, కర్రోళ్ల నవీన్, తులసి కరుణాకర్, ఎర్రోళ్ల మల్లేశం, బాలరాజు, బాబు, చింటు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌లో...**


జగదేవ్‌పూర్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న నర్సా రెడ్డి

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 10(ప్రభాతవార్త):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, మండల నాయకులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు నడవాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, నాయకులు దయాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పీర్లపల్లి మాజీ ఎంపిటిసి మహేందర్‌రెడ్డి, మాజీ కొండపోచమ్మ చైర్మన్ బత్తుల మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

### ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్

**కొండపాక, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్‌నపార్టీ సిద్దిపేటనజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగరాజు సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా నాగరాజును ఆయన శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలన్నారు. పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో అత్మ కమిటి డైరెక్టర్‌లు వీరబ్రహ్మం, శ్రవణ్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్, రేపాక స్వామి, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి భాను, వైస్ ప్రెసిడెంట్ కుంచం రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కిషన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


నాగరాజును సన్మానిస్తున్న విజయ్‌కుమార్

# లింగంపల్లి గురుకుల హాస్టల్ భవనం కూల్చివేత

## పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**మునిపల్లి, సెప్టెంబరు 10(ప్రభాతవార్త):**
మునిపల్లి మండలం లింగంపల్లి గురుకుల పాఠశాలను బుధవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సందర్శించారు. కూలిపోయిన భవనాన్ని పరిశీలించారు. కూలిన భవనాన్ని పూర్తిగా కూల్చి వేయడానికి హిటాచిలతో పనులను ప్రారంభించారు. పాఠశాలలోని తరగతి గదులను, ఆఫీస్ రూం, స్టాఫ్ రూంను పరిశీలించారు. కూలిన హాస్టల్ భవనం డార్మిటరీలలోని ఫర్నిచర్‌ను సిబ్బంది రోడ్డు పక్కన వేశారు. వాటిని పాఠశాల ప్రాంగణంలోకి మార్చాలని సూచించారు. పాఠశాలలో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను, పదిమంది ఎన్ఆర్ఎస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎంపీడీఓను ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన గదుల వైపు వెళ్లకుండా వాటికీ తాళాలు వేయాలన్నారు. ఫైర్ డిపార్ట్మెంట్ వాళ్లు అందుబాటులో ఉండాలని చెప్పారు. పాత భవనం పూర్తిగా తొలగించలన్నారు. భయాందోళనకు గురైన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఇళ్లకు తీసుకుని వెళ్తామంటే వారిచే లెటర్ రాయించుకుని పంపించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదృష్టావశత్తు పగటిపూట కూలడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. స్వల్ప గాయలైన ముగ్గురు విద్యార్థులకు


అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

జహీరాబాద్‌లో చికిత్స జరుగుతుందన్నారు. 1987 లో పిల్లర్లు లేకుండా కట్టిన భవనం కావడంతో గోడలు తడిసిపోవడంతో స్లాబు కూలిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పాఠశాలలోని శిథిలావస్థకు చేరిన ఇతర భవనాలను కూల్చివేసి నూతన భవనాలు నిర్మించటానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. మంత్రి ఆదేశాలతో యుద్ధప్రాదిపదికన నూతన భవనం నిర్మాణం అవుతుందని తెలిపారు. ఆయన వెంట జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు వున్నారు.


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మెదక్ ఆర్డీవో రమాదేవి

## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

### యూరియా పంపిణీపై అధికారులతో సమీక్ష

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** మెదక్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్(ఆర్డీవో) రమాదేవి బుధవారం రామాయంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా మండలంలో యూరియా పంపిణీపై జరుగుతున్న చర్యలను సమీక్షించారు. అలాగే, 22-ఏ ప్రకారం భూసంబంధిత సమాచారాన్ని, భూభారతి వ్యవస్థ నిర్వహణను పరిశీలించారు. దాంతోపాటు రెవెన్యూ సదస్సులపై తీసుకుంటున్న చర్యలు, వాటిలో ఫైల్స్ డిస్పోజల్ ఎలా జరుగుతోందన్న దానిపై సమగ్ర సమాచారం అడిగి తెలుసుకున్నారు. మీసేవా డాష్‌బోర్డ్‌లో నమోదు అయ్యే ప్రజల ఫిర్యాదులు, వాటి పరిష్కార స్థితిపై సమీక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న పలు ముఖ్యమైన రిజిస్టర్‌లు, పత్రాలు, మరియు రోజువారీ నిర్వహణ పద్ధతులపై ఆమె సమగ్ర తనిఖీ నిర్వహించారు. అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని, భూ సంబంధిత సేవల విషయంలో పారదర్శకత ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ రజని కుమారి, ఆర్ఐలు గౌస్, గోపితో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య


మాట్లాడుతున్న అడివయ్య

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధురాలు వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పెద్దశంకరంపేటలో నిర్వహించిన సమావేశంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోర్నాట దేశ చరిత్రలో మైలు రాయిగా నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వరద సభ్యులు బస్వరాజ్ సిఐటియు నాయకులు రాములు, సంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్ట్ కాలనీకి రూ. ఐదు కోట్లు మంజూరు చేయాలి...

**పాపన్నపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** మెదక్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో సీసీరోడ్ల ఏర్పాటుకు ఐదు కోట్లు మంజూరు అయ్యేలా చూడాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని కోరినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాదులో శ్రీనివాస్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. మెదక్ జర్నలిస్ట్ కాలనీలో సుమారు 120 జర్నలిస్టు గృహాలు ఉన్నాయని, అక్కడ సిసి రోడ్లు లేవన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని వెంటనే 5 కోట్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ రెడ్డిని కోరినట్లు మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి వెల్లడించారు.


ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి


కాశీపూర్‌లో రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి

## రైతులకు అందుబాటులో సరిపడా యూరియా

### -రైతు సేవా కేంద్ర ప్రారంభోత్సవంలో చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**కంది, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రైతులకు సరపడా యూరియాను అందించాలనే ఉద్దేశ్యంతో డిసిఎంఎస్ సహకారంతో రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించినట్లు టిసి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాశీపూర్‌లో ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ఇంచార్జి చంద్రశేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుగౌడ్, మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కృష్ణాగౌడ్, ప్రకాష్, శ్రీరాం, న్యాయవాది సంగమేశ్వర్, శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.

## హత్నూరలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**హత్నూర, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 33 మంది ఉపాధ్యాయులను మండల విద్యాధికారి వెంకట నర్సింలుగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం హత్నూరలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జెడ్ పి హెచ్ ఎస్, కేజీబీవి, తెలంగాణ మోడల్ స్కూల్ గురుకుల పాఠశాల యుపిఎస్, పిఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 13న జాతీయ లోక్ అదాలత్

**నర్సాపూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** ఈ నెల 13న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకొని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేయటానికి పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ నర్సాపూర్ న్యాయమూర్తి ఎం. హేమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎం.హేమలత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని కక్షిదారులు క్షణికావేశంలో ఇరువర్గాలు తగాదాలు పడి కోపతాపాలు పెంచుకొని పరస్పరం కేసులు నమోదు చేయించుకొని కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు అన్నారు. దీంతో తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా రాజీ చేయదగ్గ కేసులను ఇరువర్గాలు జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకోవడమే రాజమార్గమని ఆమె అన్నారు. ఈ మేరకు ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగంచేసుకోవాలని అన్నారు. అంతేగాక రాజీ చేయదగ్గ కేసులలో కక్షిదారులు రాజీ కుదుర్చుకొనుటకు పోలీస్ అధికారులు న్యాయవాదులు సహకరించాలని న్యాయమూర్తి ఎం. హేమలత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.రాఘవేందర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది పొ. సుధాకర్, నర్సాపూర్ ఎస్.ఐ.బి.లింగం, శివంపేట్ ఎస్.ఐ.సిహెచ్. మధుకర్ రెడ్డి, చిలప్‌చెడ్ ఎస్.ఐ.కే.నర్సింలు, లోక్ అదాలత్ న్యాయవాది, లీగల్ సర్వీస్ న్యాయవాది బి. స్వరూప రాణి, సీనియర్ న్యాయవాది ఈ. సత్యనారాయణ, సాయిరాం, న్యాయవాదులు, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీస్ కానిస్టేబుల్స్, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభను బహిష్కరించిన గ్రామస్థులు

**కొండపాక, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
ఎన్ఆర్ఈజీఎస్ గ్రామసభను బహిష్కరించిన మంగోల్ గ్రామస్తులు. గ్రామస్థులు తెలిపిన వివరాలు గతంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులను పక్కదారి పట్టించి ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ తన అకౌంట్లో డబ్బులను జమ చేసుకొండం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన కొంత మంది హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నవారు ఉపాధి హామీపనులు చేయకున్న వారి అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా గ్రామ పంచాయతీ రిజిష్టర్‌లను తారుమారు చేసిన ఘనత ఫీల్డ్ అసిస్టెంట్ ముష్టం భాగ్య లక్ష్మికే దక్కిందన్నారు. అధికారులకు విషయం తెలిసినప్పటికిని మిన్న కుండిపోతున్నారని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# యూరియా పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## ఎంపి మాధవనేని రఘునందన్‌రావు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన యూరియాను రైతులకు పంపిణీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు విమర్శించారు. బుధవారం సిద్దిపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా విషయంలో రైతులు అధైర్యపడవద్దని, వారికి కావాల్సినంత యూరియా అందే విధంగా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామన్నారు. సెప్టెంబర్ 17 దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని సావాపక్ష్ పేరిట 15 రోజులపాటు మొక్కల నాటకం, రక్తదానం, అన్నదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. మోడీ పాలనలో దేశంలో 25వేల కోట్ల మంది పేదలు, పేదరికం ను ఒడి బయటపడ్డారని అంతర్జాతీయ సంస్థలు వెల్లడించాయన్నారు. ప్రధాని మోడీ అధికారం చేపట్టినప్పుడు 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ నేడు మూడవ స్థానానికి చేరుకుందన్నారు. 2027 వికసిత భారత్ లక్ష్యంగా ప్లాస్టిక్ వస్తూల వినియోగం నిషేదం స్వదేశీ వస్తూల వినియోగం నిషేదం, స్వదేశీ వస్తూల వినియోగం, మొక్కల పెంపకంతో పాటు నిర్వహించే ప్రతీ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.


మాట్లాడుతున్న రఘునందన్‌రావు

ఈనెల 12న గజ్వేల్, 13న సిద్దిపేటలలో జిఎస్‌టిపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, భాస్కర్, సంతోష్, మార్కండేయ, సంతోష్ ఉన్నారు.


మహిళలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రఘునందన్‌రావు

## హుస్నాబాద్ గడ్డపై బిజెపి జెండా ఎగరేయాలి

### మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలలో హుస్నాబాద్ గడ్డపై బిజెపి జెండాను ఎగరవేయాలని ఇందుకు పార్టీ కార్యకర్తలు సైనికులలా పని చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవరేని రఘునందన్‌రావు అన్నారు. బుధవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో పార్టీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబుతో పాటు పట్టణ కేంద్రానికి చెందిన మహిళా మోర్చ నాయకులు లకావత్ శారధ, కాదాసు దీపికల ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన మహిళలు బిజెపిలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ ముదిరాజ్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, నాయకులు నాగార్జున్, పోలోజు రాజేందర్ చారి, చిన్మాయి, రాకేష్‌రెడ్డి, అనిల్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**


మాట్లాడుతున్న బిఆర్ఎస్‌వి నాయకులు

గ్రూప్ వన్ పరీక్షల విషయంలో హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అని బిఆర్ఎస్‌వి నేతలు విమర్శించారు. బుధవారం వారు మాట్లాడుతూ గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, ఫలితాలలో అనుమానాలు, అక్రమాల ఆరోపనల నేపధ్యంలో హైకోర్టు తీర్పు నిరుద్యోగులకు మంచి వార్త అన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ కనీసం 20 వేల ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో నియామకాలు జరిగిన వారికి మాత్రమే పత్రాలు ఇస్తూ కాలయాపన చేయడం సిగ్గు చేటన్నారు. గ్రూప్ వన్ నోటిఫికేషన్ రద్దు చేసిన హైకోర్టుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నంగునూరు మండల కోఆర్డినేటర్ పర్శరాములు, ప్రధాన కార్యదర్శి రమేష్, చంటి, ఇమ్రాన్, సంపత్, అనిల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఆడ కూతుళ్లకు పెళ్లికానుక కళ్యాణలక్ష్మి : ఎమ్మెల్యే

**పాపన్నపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** బీద ఆడ కూతుళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం పెళ్లి కానుక అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో 66 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు పేద మహిళలు కూతుళ్ల పెళ్ళి చేసే క్రమంలో, ప్రభుత్వం ఇచ్చే కళ్యాణలక్ష్మి చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రైతుకమిటీ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవింద్ నాయక్, నాయకులు ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు గౌస్, నరేందర్ గౌడ్, ఖాలీం, సంతోషరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నోని సాగుతో రైతుకు ఆదాయం

**సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** నంగునూరు మండలంలోని ముండ్రాయి గ్రామంలో జాప శ్రీకాంత్‌రెడ్డి వ్యవసాయ పొలంలో ప్రత్యేకంగా నోని సాగు చేస్తున్నారు. ఈ మొక్కలు మలేషియా కేంద్రంగా ఉన్న డిఎక్స్ఎన్ కంపెనీ ద్వారా అందించబడగా, సంవత్సరం వయస్సు గల నాణ్యమైన మొక్కలను స్థానిక రైతుకు అందజేశారు. నోని పండు రసం మధుమేహ రోగులకు ఎంతో మేలు చేస్తుంది. ఈ మొక్కలకు నీటి అవసరం తక్కువగా ఉండటంతో పొడి ప్రాంతాల్లో సాగు చేయగలగడం విశేషం. రైతులకు ఇది ఆరోగ్యంతో పాటు ఆదాయానికి కూడా కొత్త దారులను తెరుస్తుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయవిశ్వవిద్యాలయం, బిజెఆర్ వ్యవసాయ కళాశాల రావెప్ విద్యార్థులు ద్రాక్షాయని, అర్చన, గాయనరతి, హుమానజం, కాశిఫా సుమయ్యా, అలేఖ్యరెడ్డిలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా జాప శ్రీకాంత్‌రెడ్డి నోని పంట యొక్క ప్రయోజనాలు, నీటి వినియోగం తక్కువగా ఉండే గుణం, ఆరోగ్యకరమైన విలువలను విద్యార్థినిలకు వివరించారు. ఈ ప్రయత్నం గ్రామీణ స్థాయిలో రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని, ముండ్రాయిలో సాగు అవుతున్న ఈ నోని మొక్కలు గ్రామీణ వ్యవసాయానికి కొత్త దిశను చూపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్‌రెడ్డి, రజినికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అపరిచితుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి : ఎస్ఐ

**బెజ్జంకి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలని ఎస్ఐ బి.సౌజన్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో కమ్యూనిటీపోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు సైబర్‌నేరాలు, దొంగతనాల నివారణ, రోడ్డు ప్రమాదాల భద్రత వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని, ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారినపడకుండా జాగ్రత్తలు వహిం చాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్‌రావు, పోలీసులు పాల్గొన్నారు.

## వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):** పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద బుధవారం వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారం దేవాలయ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి చెందిన పడకంటి శివలక్ష్మి, నాగరాజంల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు పడకంటి లక్ష్మి రవీందర్‌లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత సత్యం, కాశీనాథ్, మల్యాల భద్రయ్య, గందె సంతోష్, పడకంటి రవి, శేఖర్, తుడుపునూరి బాలేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు..

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** భారతదేశ ఉపరాష్ట్రపతిగా ఎన్‌డిఏ అభ్యర్థి రాధాకృష్ణన్ గెలుపొందడంతో బుధవారం పెద్దశంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచ కాల్చడంతో పాటు నాయకులు ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, మాజీ మండల అధ్యక్షుడు కోణం విట్టల్, నాయకులు సుధాకర్, ఏం కృష్ణ, భూషణం, రాజు, ఎర్ర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


స్వీట్లు తినిపించుకుంటున్న బిజెపి నాయకులు

## పేదప్రజల కోసం నాజీవితం అంకితం

**-అంతర్వేది దేవాలయంలో ప్రత్యేక పూజలు**
**-బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి**

**గుమ్మడిదల, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ప్రజలకు అండగానిలిచి సేవలందించడమే తన జీవితలక్ష్యమని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం తన జన్మదినం సందర్భంగా ఉమ్మడి జిన్నారంమండలంలోని ముఖ్యనాయకులు, పార్టీ కార్యకర్తలతోకలిసి అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ వేదపండితులు ఘనంగా పూజలు జరిపి గోవర్ధన్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. ఈసందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధానధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికోసం కృషిచేయడమే తన జీవితలక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిన్నారం మండల ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తప్పించుకోవద్దు, సమస్యలతో పోరాడాలి

**-రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ మోహన్‌రావు**


సమావేశంలో మాటలాడుతున్న మోహన్‌రావు

**మెదక్ టౌన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
ప్రతి సంవత్సరం సెప్టెంబరు 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం వ్యక్తిత్వవికాసము, ఆత్మవిశ్వాసము అనే అంశముపై సదస్సును ఏర్పాటుచేసినట్లు ప్రిన్సిపల్ హుస్సేన్ తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ మోహన్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సమస్యలు వచ్చినప్పుడు కృంగిపోవద్దు. కష్టాలు వచ్చినప్పుడు మనిషి ధైర్యంగా నిలబడాలని, సమస్యలతో పోరాడాలని, సమస్య రావడానికిగల కారణాలను లోతుగా పరిశీలించాలని తద్వారా సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈవిధంగా తార్కికంగా ఆలోచించినప్పుడే మనలో పరిపూర్ణమైన వ్యక్తిత్వవికాసం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో శరత్‌రెడ్డి, జ్ఞానానందం, సుధారాణి, శ్రీనివాస్, హరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం


అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికి శ్రీకారం చుట్టిన పుష్పనగేష్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురంలో 14లక్షల రూపాయలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణపనులకు కార్పొరేటర్, జిహెచ్‌ఎంసి స్టాండింగ్‌కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ జలమండలి అధికారులతోకలిసి పూజాకార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ బస్తీ దర్శన్‌లో ప్రజలవినతి మేరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో జలమండలి డిజిఎం శివకృష్ణ, ఆత్మకమిటీ డైరెక్టర్ కావాలి నగేష్, నవీన్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు హబీబ్ జానీ, అప్పల భాస్కర్, చిగురు శ్రీను, సంతోష్, రఫీక్, రాజేష్, శివకుమార్, రంజీ, రఫీ, శ్రీనివాస్, హన్మంతు, ఎస్ఎస్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

**ఐలమ్మ విగ్రహానికి కార్పొరేటర్ పుష్ప నివాళులు...**
శ్రీనివాస్‌నగర్ కాలనీలో సండే మార్కెట్ బాలవిహార్ పార్క్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పురస్కరించుని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ రజకసంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ డైరెక్టర్ కావాలి నగేష్, మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్, పీటర్ పాల్స్, మైనార్టీ అధ్యక్షులు హబీబ్ జానీ, శాంతమ్మ, నవీన్‌గౌడ్, బైకన్ నవీన్‌యాదవ్, రాంజీ, చాకలి నర్సింహ, చాకలి శ్రీను, నర్సింహ హన్మంతు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దర్గా ఉత్సవాల్లో సెట్విన్ చైర్మన్

**-దర్గాకు చాదర్‌ను బహుకరించిన చైర్మన్ గిరిధర్‌రెడ్డి**


దర్గా ఉత్సవాల్లో చాదర్‌ను సమర్పిస్తున్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని శేఖాపూర్‌లో వైభవంగా కొనసాగుతున్న హజ్రత్‌షేక్ షాబుద్దీన్ షయీద్ ఉర్స్ ఉత్సవాల్లో బుధవారం రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డితో కలసి దర్గాను దర్శించుకుని చాదర్‌ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామంలో దర్గా ఉత్సవాలు ఘనంగా కొనసాగడం ఆనందంగా ఉందని నిర్వాహకులను కొనియాడారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ బాధ్యులు కియర్‌యాఫై, సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు ఇమామ్ పటేల్, శేఖాపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు నర్సింహులు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు నాగిరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అక్బర్, హర్షవర్ధన్‌రెడ్డి, అశ్విన్‌పాటిల్, జగదీశ్వర్‌రెడ్డి, నథానెయల్, రుణ్, బి.మల్లికార్జున్, హర్షద్‌పటేల్, రాజు నాయక్, రవీందర్‌చౌహన్, హఫీజ్, అక్షయ్‌జాడే జుబేర్‌పటేల్, బి.గోపాల్, గౌసొద్దిన్‌పటేల్, నిజాం, జగన్, రబ్బానీ, దర్గా ఉత్సవకమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలిని అభినందించిన సురేష్‌నాయక్

**కంది, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో సన్మానం అందుకున్న కంది గ్రామంలోని లక్ష్మీనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు లీలావతిని సోమవారం మాజీ మార్కెట్ మాజీ సభ్యులు సురేష్‌నాయక్ అభినిందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమీల, కమ్రుద్దీన్, చంద్రమోహన్, కంది మాజీ వార్డుసభ్యులు రాజుగౌడ్, ఎరుకల నరసింహులు, మహేందర్ రాథోడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఉటుపల్లిలో రక్తదాన శిబిరం విజయవంతం

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ఉటుపల్లిగ్రామానికి చెందిన సామాజిక కర్త ఓంప్రకాష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బుధవారం రక్తదానశిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత ఓంప్రకాష్ నోవా ఆసుపత్రిలో రక్తదానశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మజ్జు సంతోష్, రావు పాటిల్, సురేష్‌గౌడ్, నవీన్ సద్దాం, విజయ్‌కుమార్, సత్యనారాయణ, జగన్, రవ్ శేఖర్, రమేష్, కల్పన, నికిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి


నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్


నివాళులర్పిస్తున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్


నివాళులర్పిస్తున్న రజకసంఘం నాయకులు


పంచాయతీ కార్యాలయం వద్ద ఐలమ్మ వర్ధంతి



డవ్వూర్‌లో ఐలమ్మ వర్ధంతి వేడుకల దృశ్యం


నివాళులర్పిస్తున్న నాయకులు


నివాళులర్పిస్తున్న రజకులు


నివాళులర్పిస్తున్న దృశ్యం

**మెదక్ టౌన్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం జిల్లా బిసి అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, కార్యాలయ సిబ్బందితోకలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, రజకసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

**పోరాటస్ఫూర్తిని చాటిన నిప్పు కణిక...**
**-జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేశంగౌడ్**
చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు వద్ద ఉన్న చాకలి ఐలమ్మవిగ్రహానికి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేశంగౌడ్ ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జిల్లాఅధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ఈర్ల రంజిత్‌రెడ్డి, విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు నాయన ప్రసాద్, ఆంజనేయులు బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**హద్నూర్‌లో...**
**న్యాల్‌కల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలో ఐలమ్మ వర్ధంతిని రజకసంఘం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రజకసంఘం మండల అధ్యక్షులు చాకలి మల్లికార్జున్, చాకలి నరేష్, చాకలి సంగమేశ్వర్, చాకలి రవి, మంగలి మహేష్, చాకలి రాములు, చాకలి ఈరన్న, చాకలి పాండు, చాకలి శ్రీకాంత్, చాకలి అశోక్ చాకలి బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

**ఝరాసంగంలో...**
**ఝరాసంగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన ఝరాసంగంలో ఐలమ్మ వర్ధంతిని రజకసంఘం నాయకులు ఐలమ్మ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కేతకి సంగమేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలు, వైద్యాధికారి మల్లికార్జున్‌పాటిల్, నవర్‌రెడ్డి, మల్లన్న, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి నర్సింలు, రజకసంఘం మండల అధ్యక్షులు లక్ష్మణ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, రజక విద్యార్థిసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి చాకలి శివకుమార్, క్రిష్ణ, దత్తు, రాజు, కొమారి గోపాల్ పాల్గొన్నారు.

**డవ్వూర్‌లో...**
**మనూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
బుధవారం మండల పరిధిలోని డవ్వూర్‌లో ఐలమ్మ చిత్రపటానికి రజకసంఘం నాయకులు నివాళి అర్పించారు. కార్యక్రమంలో చాలకి విఠల్, రాఘప్ప, మల్లయ్య స్వామి, విఠల్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, పద్మశాలి రాజు, కుమ్మరి అంబాదాస్, కుమ్మరి సిద్దన్న, అంజిరెడ్డి, నల్లో ఎవన్, నల్లోల డేవిడ్, చౌదరిపల్లి నర్సింలు, కాశీనాథ్‌స్వామి, తెనుగు యాదన్న, రాములు, హన్మరెడ్డి, మోహన్‌రెడ్డి, తెనుగు అంబాదాస్ పాల్గొన్నారు.

**పుల్‌కల్‌లో...**
**పుల్‌కల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన పుల్‌కల్‌లో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని రజకసంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి రజకసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం మండల ప్రధానకార్యదర్శి దత్తు, గౌరవ అధ్యక్షులు మిన్పూర్ నాగయ్య, మాజీ అధ్యక్షులు గొంగులూరు నర్సింలు, నాయకులు ఎల్లయ్య, పాండు, మల్లేశం, యాదయ్య, బాలరాజ్ పాల్గొన్నారు.

**సిర్గాపూర్‌లో...**
**సిర్గాపూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన సిర్గాపూర్‌లో బుధవారం ఐలమ్మ వర్ధంతిని రజకసంఘం అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి ఎస్ఐ మహేష్ ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి నవీన్ రెడ్డి, నాయకులు సంజీవరావు, నర్సాగౌడ్, రాజాగౌడ్, మారుతి, అశోక్, నరేష్, నాగిశెట్టి, రమేష్, యాదవరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**జోగిపేటలో...**
**జోగిపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం స్థానిక జోగినాథ్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే


ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని బాధల్‌గావ్‌లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని లబ్దిదారులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, డా.అమృత్, ప్రభుయాదవ్, నర్సింలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.

## సైబర్‌నేరాల పట్ల జాగ్రత్తలు అవసరం


సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**పుల్‌కల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
సైబర్‌నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పోలీసులు సూచించారు. బుధవారం మండలపరిధిలోని ముదిమాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పుల్‌కల్ జమ్మిదార్ నర్సింలు ఆధ్వర్యంలో పోలీ సులు విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. చిన్న చిన్న తప్పిదాలు, తొందరపాటుతో సైబర్‌నేరాలకు గరయ్యే అవకాశాలు ఉన్నాయని, గుర్తుతెలియని వారి ఫోన్‌లింక్‌లను ఓపెన్‌చేయరాదని, గుర్తుతెలియని వారికి ఓటిపిలు చెప్పకూడదని సూచించారు. సైబర్‌నేరగాళ్ల వలలోపడితే వెంటనే పోలీసులను సంప్రతించాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సింలు, కానిస్టేబుళ్లు నరేష్, శకుంతల, సరస్వతి పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం

**-రూ.60లక్షలతో నిర్మాణం పనులు**
**-ముదిరాజ్‌సంఘం అధ్యక్షులు పట్లూరి శివశేఖర్**


పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం పనులు ప్రారంభించిన దృశ్యం

**జోగిపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
జోగిపేటలోని ముదిరాజ్ సంఘం ఆవరణలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం పనులను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పట్లూరి శివశేఖర్ మాట్లాడుతూ ఆరు నెలలలోపు ఈ ఆలయం నిర్మాణం పూర్తి చేస్తామని, రూ.60లక్షలతో ఆలయ నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఇందకోసం దాతల నుంచి విరాళాలు సేకరిస్తామన్నారు. ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి ముదిరాజ్ కులపెద్దలు తమకు తోచినవిధంగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కాగా నిర్మాణం పనుల అవసరం నిమిత్తం బోరు కూడా వేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి తుపాకుల సునీల్‌కుమార్, యూత్ అధ్యక్షులు డాకూరి శంకర్, ముదిరాజ్ కులపెద్దలు ఉల్వాల మాణయ్య, సత్తయ్య, ఉల్వాల వెంకటేశం, నర్రనాగేశ్, యాదగిరి, డాకూరి రాజేశ్, బూతపల్లి సత్యం, గడ్డమీది శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి కొండంత భరోసా

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలు కొండంత అండగా ఉన్నాయని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి 33, షాదీ ముబారక్ 6 చెక్కులు, రూ.39,04,526 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదప్రజలకు వరంలాంటివని, ఆడబిడ్డల కుటుంబాల్లో ప్రభుత్వ పథకాలు వెలుగు నింపుతున్నాయన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, ఎంపిడివో దామోదర్, నాయకులు రాజిరెడ్డి, జీవన్, కోడూరి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దంపతులను సన్మానించిన చంద్రశేఖర్‌రెడ్డి


ఉపాధ్యాయ దంపతులను సన్మానిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

**మనూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బాదల్‌గావ్ గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య పదవీవిరమణను పురస్కరించుకుని బుధవారం ఏర్పాటుచేసిన అభినందన వీడ్కోలుసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి హాజరై పదవీవిరమణ పొందిన అంజయ్య దంపతులను ఘనంగా సన్మానించి అభినందలను తెలిపారు. కార్యక్రమంలో నాగన్నపాటిల్, విజయ్, ఆకాష్, బి.రాజు, రఘుపాటిల్, అంజయ్య, ఉపాధ్యాయులు సతీష్, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేసిన మల్లారెడ్డి

**చౌటకూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
అనారోగ్యానికి గురైన మండల పరిధిలోని వెండికోల్ గ్రామానికి చెందిన చాకలి సాయిరాంకు మెరుగైనవైద్యం అందుకునేందుకు బుధవారం గ్రామ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి రూ.60వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సి.దామోదర్ రాజనర్సింహ సూచనలమేరకు మల్లారెడ్డి సాయిరాంకు చెక్కును అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు ప్రసాద్, యువజన విభాగం అధ్యక్షులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే


అంజయ్య దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
పదవీవిరమణ పొందిన మండలపరిధిలోని బాధల్‌గావ్ పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.అంజయ్య దంపతులను బుధవారం ఆత్మీయ వీడ్కోలుసభలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అంజయ్య విధినిర్వహణలో అందించిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ నేటితరం విద్యార్థులకు, యువతకు వారి బంగారుభవిష్యత్తుకు మార్గదర్శనాలు, సూచనలుచేస్తూ ఉండాలని అంజయ్యకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వంటేరుకు పలువురు నాయకుల పరామర్శ

**జగదేవ్‌పూర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఎఫ్‌డిసి మాజీచైర్మన్, బిఆర్‌ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ ఇటీవల మృతి చెందగా విషయంతెలుసుకున్న పలువురు రాజకీయనాయకులు బుధవారం జగదేవ్‌పూర్ మండలపరిధిలోని ప్రతాప్‌రెడ్డి స్వగ్రామమైన దౌలాపూర్‌లో వారికుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసానుభూతి ప్రకటించారు. అనంతరం వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీచైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, జగదేవ్‌పూర్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్‌రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దాసరి ఐలయ్యయాదవ్, నాయకులు బీమరి గణేష్, గజ్వేల్ మాజీ ఎఎంసి వైస్‌చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ, బిఆర్‌ఎస్, బిజెపి పార్టీల మండలనాయకులు తదితరులు ఉన్నారు.

# భవనాల ప్రమాణాలను వెంటనే పరిశీలించాలి

**-నారాయణఖేడ్ కెవిపిఎస్ జిల్లా నాయకులు**



మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

**నారాయణఖేడ్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**
పాఠశాల, హాస్టల్ భవనాల స్టాండర్డ్స్‌ను వెంటనే పరిశీలించాలని నారాయణఖేడ్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, కొత్తారి నర్సింలు, సహాయ కార్యదర్శి గణపతి, అంబేద్కర్‌సంఘం నారాయణఖేడ్ తాలూకా అధ్యక్షులు కాన్సిరాంలు మాట్లాడుతూ సంగారెడ్డిజిల్లా మునిపల్లిమండలం లింగంపల్లి ఆశ్రమ పాఠశాల హాస్టల్ బిల్డింగ్ కుప్పకూలిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. భారీ వర్షాలకు గోడలన్నీ తడిసి కుప్పకూలినట్టు అర్థమవుతుంది. భారీ వర్షాలు పడిన ఇటువంటి సమయంలో పాతకాలం నాటి కట్టడాలను వాటి సామర్థ్యాన్ని పరీక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈభవనం కుప్పకూలిందనేది చాలాస్పష్టంగా అర్థం అవుతుంది. స్కూలు నడుస్తున్న సమయంలో హాస్టల్ భవనం కూలిపోవడంతో పిల్లలకు ఎటువంటి ప్రాణహాని జరగలేదు. ఒకవేళ రాత్రిపూట కూలిపోయి ఉంటే ఘోర ప్రమాదం జరిగి ఉండేది. ఇప్పటికైనా ప్రభుత్వ హాస్టల్లో శిథిలావస్థకు చేరిన భవనాల లిస్టు తయారుచేసి వాటి సామర్థ్యాన్ని పరీక్షించి అక్కడి విద్యార్థులను ఉంచడమా లేదా తరలించడం లాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గాయపడిన ముగ్గురు విద్యార్థులు జహీరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలిసింది. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని కెవిపియస్ నారాయణఖేడ్ కమిటీ సభ్యులు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు ఉమెన్ రైట్స్ అధ్యక్షులు డాక్టర్ బాబు, రాహుల్, రాకేష్, భాను, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.